పట్టణాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

ఎమ్మెల్సీ ఎల్. రమణ






మనం

కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శనివారం | 17 | జూన్ | 2023 | పేజీలు : 7


# ప్రగతి కాంతులతో కళ కలాడుతున్న పట్టణాలు

- ప్రతి వార్డులో మౌళిక వసతులు,అభివృద్ధి పనులు
- పారిశుద్ధ్య వాహనాలతో మెరుగైన పరిశుభ్రత
- 10 శాతం గ్రీన్ బడ్జెట్‌తో హరిత వనాలుగా పట్టణాలను తీర్చిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ
- సుల్తానాబాద్‌లో నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



సుల్తానాబాద్,జూన్ 16 మనం న్యూస్ ః మన రాష్ట్రం ప్రతి పట్టణం,నగరం ప్రగతి కాంతులతో కళ కళాడుతున్నాయని,ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పన దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్,సంగీత సత్యనారాయణ పాల్గొన్నారు. తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవంలో భాగంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో ఉదయం రంగోళి పోటీలు నిర్వహించారు. అనంతరం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత జాతీయ పతాకావిష్కరణ చేశారు. ట్రాక్టర్లు,స్వచ్ఛ ఆటోలతో మెప్మా,అంగన్వాడీ ఆశ వర్కర్లు,కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు ర్యాలీగా వెళ్లి చౌరస్తాలో మానవ హారం నిర్వహించి తిరిగి అంబేద్కర్ చౌరస్తా నుండి పద్మనాయక కళ్యాణ మండపం వరకు ర్యాలీగా వచ్చారు. అనంతరం స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవ వేడకలలో సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరానలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,పెద్దపల్లి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధించిన తర్వాత వివిధ శాఖలలో చేపట్టిన అభివృద్ధి పనులను తెలుసుకునేందుకు ప్రభుత్వం రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల పాటు నిర్వహిస్తున్నదని,అందులో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకలు జిల్లాలోని 3 మున్సిపాలిటీలు,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన పురపాలక చట్టాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ సేవలను సులభతరం చేయడం జరిగిందని,ఈ గవర్నెన్స్ ద్వారా ఆఫీస్‌ల చుట్టూ తిరగకుండా,ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకొని ఇంటి నుండే అనుమతులు,వివిధ ధృవీకరణ పత్రాలు పొందే అవకాశం కల్పిచడం జరిగిందని తెలిపారు. వార్డ్ సమావేశాలను తరచుగా నిర్వహించుకుని కౌన్సిల్ సభ్యులతో యువత,మహిళలు తమ ప్రాంతాల్లో అవసరమైన పనుల గురించి చర్చించి,ప్రభుత్వ పరంగా విడుదల అయ్యే నిధులను ఒక క్రమ పద్ధతిలో ప్రణాళిక ప్రకారం ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలలోని ప్రతి వార్డులో మౌళిక సదుపాయాలు,

మిగతా 2లో..

# ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోంది

## ఇథనాల్ ఫ్యాక్టరీతో ప్రజలకు ముప్పు

## బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్



వెల్గటూర్, జూన్ 16 (మనం న్యూస్)ః ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని, ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మిస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని, ఫ్యాక్టరీ నిర్మాణం అపకపోతే బీఎస్పీ అధ్వర్యంలో ఆందోళన లు తీవ్రతరం చేస్తామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం మండలం లోని ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్న పాషిగామ, స్తంభం పల్లి గ్రామస్తులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని వారి పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని తక్షణమే నిలిపేయాలని, లేదంటే గోదావరి నది కలుషితమై ఆహార ధాన్యాల కొరత, తీవ్ర అనారోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. 110 ఎకరాలను రైతుల నుండి బలవంతంగా లాక్కోవడంతో రైతులు అన్యాయా నికి గురవుతున్నారని, చుట్టూ 10 గ్రామాల ప్రజలు కాలుష్యం బారిన పడే అవకాశం ఉందన్నారు. పరిశ్రమల పేరుతో భూములు లాక్కోవడం సరి కాదని, ఫ్యాక్టరీ పెట్టాలంటే కేటీఆర్, కెసిఆర్ ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసుకోవాలని ఎద్దేవా చేశారు. గతంలో ఇక్కడ ఇళ్ళ స్థలాలకు హామీ ఇచ్చిన పేదలకి ఇళ్లు మంజూరు చేయాలని, గురు కుల పాఠశాల, ఆసుపత్రి నిర్మించాలని సూచించారు. అంతకు ముందు రాజక్క పల్లి గ్రామంలో మేఘా కంపెనీ చేస్తున్న బ్లాస్టింగ్ తో దెబ్బ తిన్న ఇళ్ళని పరిశీలించారు. సమస్యలని పట్టించుకోని నాయకులకి ఓటు తో బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి నక్క విజయ్ కుమార్, అధ్యక్షులు కుశనపల్లి శ్రీనివాస్, గొడుగు ప్రశాంత్, ఉపాధ్యక్షులు వెల్గటూర్ మండల అధ్యక్షులు బచ్చల స్వామి, ప్రధాన కార్యదర్శి నక్క గంగాధర్, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ముంజ లీల గౌడ్, మైనారిటీ విభాగం అధ్యక్షురాలు షాహినా బేగం, మనీష, వెల్గటూర్ మండల ఉపాధ్యక్షులు తడగొండ కార్తీక్, గొల్ల పల్లి, బుగ్గారం, పెగడపల్లి మండలాల అధ్యక్షులు కల్లేపల్లి, గజ్జెల స్వామి, గొడుగు నరేష్ యాదవ్, బివిఎఫ్ కన్వీనర్ రామడుగు వెంకటేష్, ఎస్ఎస్ యు జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అజయ్, సోషల్ మీడియా ఇంచార్జి మద్దెల రాజశేఖర్, నాయకులు కుశనపల్లి ప్రసాద్, తుడుముల అనిల్, దీకొండ అజయ్, సైదాల విజయ్, మల్యాల రవి, చెన్న శ్రీనివాస్, బచ్చల సుమన్, శైలందర్, ఆర్. నరేష్, ఆరెల్లి శ్రీనివాస్, స్వామి, మంతెన శేఖర్, సాయి కుమార్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్ల పండుగను విజయవంతం చేయాలి

## కలెక్టర్ అనురాగ్ జయంతి



సిరిసిల్ల టౌన్, జూన్ 16 (మనం న్యూస్)ః రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 18 వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ మంచినీళ్ళ పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులతో సమీక్ష నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించనున్న మంచినీళ్ళ

మిగతా 4లో..

## శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి ఘనంగా ఫలపంచామృతాభిషేకం



కొత్తపల్లి, జూన్ 16 (మనం న్యూస్): కృతికా నక్షత్రం సందర్భంగా శుక్రవారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఉమాసుతుడైన శ్రీ వల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ఫలపంచామృతాభిషేకాన్ని ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పవనకృష్ణ శర్మ విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వెల్లులలో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం

### ఎంపిపి ఇంటిని ముట్టడికి యత్నించిన గంగపుత్రులు



మెట్ పల్లి, జూన్ 16 (మనం న్యూస్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఫిషరీస్ అధికారులు చేపట్టిన కట్ట మైసమ్మ ఉత్సవ సమయంలో కొండ్రికర్ల గ్రామంలో గంగపుత్రుల సాంప్రదాయమైన వల, గొడుగులను వేరే కులస్తులతో వేయించారని జగిత్యాల జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ్రికర్ల, కోనరావుపేట ఎంపిటిసి సభ్యులు, మెట్ పల్లి ఎంపిపి మారు సాయిరెడ్డి వెల్లుల్ల గ్రామంలో గల ఇంటిని ముట్టడించేందుకు గంగపుత్రులు యత్నించగా మెట్ పల్లి సిఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్యామరాజ్, సిబ్బంది గంగ పుత్రులను అడ్డుకున్నారు. గంగ పుత్రుల సాంప్రదాయమైన వల, గొడుగులను వేరే కులస్తులతో వేయించినందుకు ఎంపిపి మారు సాయి రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎస్సెస్సీ మార్కుల పునః పరిశీలనలో 10 జిపిఎ సాధించిన వైష్ణవి



శంకరపట్నం, జూన్ 16 (మనం న్యూస్): ఎస్సెస్సీ బోర్డు నిర్లక్ష్యంతో ఓ విద్యార్థిని పదవ తరగతిలో 10 జిపిఎ సాధించిన విషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. ఎస్సెస్సీ బోర్డు ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొత్తపల్లి వైష్ణవి 9.7 జిపిఎ సాధించినట్లు ప్రకటించారు. అయితే తాను రాసిన పరీక్షలకు అనుగుణంగా మార్కులు రాలేదన్న అనుమానంతో సదరు విద్యార్థిని పునః పరిశీలనకు దరఖాస్తు చేసుకుంది. వైష్ణవి జవాబు పత్రాలను మరోసారి పరిశీలించిన బోర్డు అధికారులు 10 జిపిఏ సాధించినట్లు ప్రకటించారు. విద్యార్థిని రాసిన సాంఘిక శాస్త్రం పరీక్షలో మార్కులు తప్పుడు తడకలుగా లెక్కించడం వల్ల తప్పుడు ఫలితం వెల్లడించినట్లు నిర్ధారణ జరిగింది.

# ప్రగతి కాంతులతో కళ కలాడుతున్న పట్టణాలు

మొదటి పేజీ తరువాయి..

వసతులు కల్పిచేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని,సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ ఇంట్రా కింద 8 కోట్ల 28 లక్షల వ్యయంతో ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ద్వారా త్రాగునీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. పారిశుద్ధ్య వాహనాలతో ప్రతిరోజు ఇంటి నుంచి చెత్త సేకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చెత్త నిర్వహణ కోసం సుల్తానాబాద్ పట్టణంలో కాంపోస్టింగ్ షెడ్,డిఆర్‌సిసి ఏర్పాటు చేశామని,మన ఇంటి నుండి,పరిసరాల నుండి వెలువడే చెత్తను ఒక క్రమ పద్ధతిలో డిస్పోజ్ చేయకపోతే వ్యాధులు ప్రభలి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని,వ్యర్థాలను డిస్పోస్ చేసే విధంగా మౌళిక వసతులు కల్పన,వ్యర్థాల నిర్వహణ కొరకు 46 లక్షలతో ఎఫ్ఎస్‌టిపి నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పట్టణాలలో తక్కువ విస్తీర్ణంలో అధిక శాతం ప్రజలు నివాసం ఉంటారని,కాంక్రీట్ జంగిల్ గా పట్టణాలు,నగరాలు ఉంటాయని,మున్సిపాలిటీలలో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌కు కేటాయిస్తూ హరిత పట్టణాల సాధన దిశగా ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటుందని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో గ్రీన్ బడ్జెట్ నిధులతో 4నర్సరీలు,13 పట్టణ ప్రకృతి వనాలు,15.7 కిలోమీటర్ల అవెన్యూ ప్లాంటేషన్ పూర్తిచేశామని కలెక్టర్ తెలిపారు. కోటి 54 లక్షల వ్యయంతో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు చేపట్టామని కలెక్టర్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఐదు కోట్లు మంజూరు చేసిందని,వీటితో పట్టణాలలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని అన్నారు. పట్టణ ప్రగతి నిధుల నుంచి 10 లక్షల 46 వేలతో రెండు క్రీడా ప్రాంగణాలు.13 లక్షలతో రెండు ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశామని,63 లక్షల ఎస్ఎఫ్‌సి నిధులతో రోడ్లు,డ్రైయిన్లు నిర్మించామని అన్నారు. ప్రజలకు గౌరవంగా అంతిమ సంస్కారాలు జరిగేలా కోటి 54 లక్షలతో అవసరమైన వసతులతో స్మశాన వాటిక ఏర్పాటు చేశామని,ప్రజలకు భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేసేందుకు టిఎస్ బి పాస్ పాలసీని రూపొందించామని,ఆన్‌లైన్ పద్ధతిలో నిర్దేశిత సమయంలో భవన నిర్మాణ అనుమతులు పారదర్శకంగా అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు,ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధికి మీరందరూ సజీవ సాక్ష్యం అని,కేసీఆర్ దార్శనికత్వం మేరకు ఈ పట్టణం గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీ గా మారిందని అన్నారు. కౌన్సిల్ మెంబర్‌లు అర్థవంతంగా,క్రియాశీలకంగా ఉంటేనే పట్టణం అభివృద్ధి జరుగుతుందని,వీరి కృషి,సహకారం,ఆలోచనల మేరకు శుక్రవారం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. 5 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని,ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్మశాన వాటికలు,డంప్ యార్డ్,పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని,పట్టణంలో కోటి 60 లక్షలతో మినీ స్టేడియం ఏర్పాటు కొరకు మంజూరు చేసుకోవడం జరిగిందని,కాంట్రాక్టర్ అలసత్వం



మూలన పూర్తి చేసుకోలేక పోయామనీ తెలిపారు. మానేరు వాగు నుండి, మిషన్ భగీరథ నుండి పట్టణంలో ఎల్లప్పుడు మంచినీరు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. పట్టణానికి నలు దిక్కులా రాకపోకలు,వాహనాల సంఖ్య పెరిగినందున చిన్న చిన్న ఇరుకు రోడ్లను వెడల్పు,డబుల్ రోడ్లు చేసుకొని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసుకోనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి శాస్త్రినగర్ లో మున్సిపాలిటికు రెండు ఎకరాల స్థలం కేటాయింపు కొరకు ప్రతిపాదనలు పంపడం జరింగిందని తెలిపారు. పట్టణాన్ని పలు విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతున్నదని,నాడు నేడు పరిస్థితులను,జరిగిన అభివృద్ధి ఈ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అందరికీ తెలియజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ముత్యం సునీత మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,సెగ్రిగేషన్ షెడ్,క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుతో పాటు ప్రభుత్వ బడులను మన ఊరు మన బడిలో ఆధునీకరించి,అవసరమైన చోట పాత స్కూల్ భవనాలను తీసివేసి కొత్తగా కట్టుకోవడం జరిగిందని,ఎమ్మెల్యే ఇచ్చిన నిధులు 5 కోట్లను పట్టణాభివృద్ధి కి కేటాయించి పూసాల రోడ్డును,నీరుకుల్ల రోడ్డు వెడల్పు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రాక్టీసింగ్ హోమ్ కంపోస్టింగ్ అంటే తడి,పొడి చెత్తను వేరు చేసి ఎలా ఉపయోగిస్తూన్నారు అనే విషయంపై పలువురు మహిళలు ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ప్రాక్టీసింగ్ హోమ్ కంపోస్టింగ్ వారికి,ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు అందించగా, పారిశుద్ధ్య కార్మికులను సాన్మనించి పిపి కిట్లని అందించారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ముత్యం సునిత,వైస్ చైర్ పర్సన్ సమత,తహసీల్దార్ యాకన్న, ఎంపిడిఓ శశికళ,మున్సిపాలిటీ కమిషనర్ రాజశేఖర్,వివిధ ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు,మెప్మా,అంగన్వాడీ ఆశ వర్కర్లు, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.






# 30పడకల ఆస్పత్రి కోసం నల్ల బెలూన్లతో నిరసన

ఇల్లంతకుంట, జూన్ 16 (మనం న్యూస్): ఇల్లంతకుంట మండలంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తానని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హామీ ఇచ్చి నేటికి 61 మాసాలైనా అతీగతి లేదని నిరసిస్తూ శుక్రవారం మండల యువజన సంఘాల అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు మాకు వద్దంటూ నల్ల బెలూన్లా తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తానని 2018, 2021 ఎన్నికల సందర్భంగా రెండు సార్లు హామీ ఇచ్చి కూడా మంజూరు చేయకపోవడం బిఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఇల్లంతకుంట మండల ప్రజలకు కనీసం జ్వరం వచ్చిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాన్ని అందించడానికి సరైన మందులు కూడా అందుబాటులో ఉండడం లేదన్నారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో, పాముకాటు సందర్భంగా అస్పత్రిలో కనీస వైద్యం అందించే ఏర్పాట్లు కూడా లేక పలువురు మృత్యువాతపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెటిఆర్ ఇచ్చిన మాట నిలుపుకోవాలని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపిన వారిపై కేసులు పెట్టించి భయాందోళనకు గురి చేస్తున్నారే తప్ప, 30 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేయడం లేదని తిరుపతిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆసుపత్రి మంజూరు చేయకపోతే రాబోయే ఎన్నికల్లో మండల ప్రజలు బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ




కార్యక్రమంలో నాయకులు బొల్లారం ప్రసన్నకుమార్, గజ్జల శ్రీనివాస్, బత్తిని స్వామి, దండవేణి రజినీకాంత్, బండారి రాజు, కర్ల లక్ష్మణ్, జనగం రాజు, సందవేణి శేఖర్, భూమల్ల ప్రశాంత్, గుగిళ్ళ ఆంజనేయులు, అజయ్, చుక్క రవి, చొప్పరి వంశీ, పయ్యావుల.నవీన్, కోమటిరెడ్డి అనిల్, దూది సుదీర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామాగా సిరిసిల్ల నిలిచింది

## నాఫ్‌స్కాబ్ చైర్మన్ రవీందర్ రావు

సిరిసిల్ల టౌన్, జూన్ 16 (మనం న్యూస్): ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న సిరిసిల్ల పట్టణం, నేడు అభివృద్ధికి చిహ్నంగా, చిరునామాగా మారి దేశంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చెందిందని నాఫ్ స్కాబ్ చైర్మెన్ కొండూరు రవీందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకముందు దశాబ్ది ఉత్సవాలపై బతుకమ్మ ఘాట్ వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం నుండి కొండా లక్ష్మణ్ బాపూజీ జంక్షన్ వరకు ర్యాలీగా తరలివచ్చి, 10 ఆకారంలో తెలంగాణ అభివృద్ధిని, దశాబ్ది ఉత్సవాల ఖ్యాతిని ప్రతిబింబించే విధంగా మానవహారం నిర్వహించారు. పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ముందుగా జాతీయ గీతాలాపనతో సభను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాల్లో జరిగిన గణనీయ పురోగతి, సిరిసిల్ల మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిపై, రూపొందించి, నిలువెత్తు తెర మీద ప్రదర్శించిన లఘుచిత్రాన్ని ముఖ్య అతిథులు, ప్రజలు, సిబ్బంది తిలకించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ ఆర్థికవృద్ధికి చోదక శక్తులయిన నగరాలు, పట్టణాలలో ప్రణాళికా బద్ధంగా మౌలిక వసతులను మెరుగుపరిచి, పరిశుభ్రత, పచ్చదనంతో ఆహ్లాదకరంగా, ఆరోగ్యంగా జీవించే వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో 'పట్టణ ప్రగతి' కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో, జిల్లా మంత్రి, స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ మార్గదర్శనంలో గతానికి, ఇప్పటికీ పోల్చుకుంటే సిరిసిల్ల పట్టణం గణనీయంగా అభివృద్ధి చెందిందని, ఒకప్పుడు అభివృద్ధికి నోచుకుని పట్టణంగా ఉన్న సిరిసిల్ల, నేడు అభివృద్ధికి చిహ్నంగా మారిందని పేర్కొన్నారు. మన కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఎంత గౌరవించుకున్నా తక్కువే అని అన్నారు. పది సంవత్సరాల కింద మన పట్టణం ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉంది అనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గమనించాలని అన్నారు. అర్హులైన వారందరినీ అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర పవర్ లూమ్, టెక్స్ టైల్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ మార్గదర్శనంలో సిరిసిల్లలో అనేక అభివృద్ధి పనులు చేపడుతూ, పట్టణ ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. గతంలో మంచి నీటి వసతి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, మిషన్ భగీరథ కార్యక్రమంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. చిన్న వర్షానికే చిత్తడయ్యే కాలనీలను గుర్తించి, సమస్యలు తలెత్తడానికి ఆస్కారం లేని విధంగా అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. కేసీఆర్ సారథ్యంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేసుకుంటున్నామని, గడిచిన 5 సంవత్సరాల్లో ప్రతీ సంవత్సరం సిరిసిల్ల మున్సిపాలిటీకి ఎన్నో అవార్డులు వచ్చాయని అన్నారు. దీనికి ముఖ్య కారణం క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, రిసోర్స్ పర్సన్ లు అని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమన్వయంతో పని చేయడం వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సిరిసిల్ల మున్సిపాలిటీ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని, సిరిసిల్ల అభివృద్ధి గురించి తెలపడానికి ప్రత్యేకంగా బుక్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. తడి, పొడి చెత్తను వార్డు స్థాయిలో వేరు చేసి, డీఆర్సీసీ కి తరలించడం, ఫికల్ స్లడ్జ్ ట్రీట్ మెంట్ ప్లాంట్, సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా రాష్ట్రంలో పల్లెలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ ద్వారానే సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టడానికి అవకాశం ఉంటుందని, దీని కోసం ప్రతినిత్యం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో చాలా సమస్యలు ఉండేవని, ప్రస్తుతం కేసీఆర్ నేతృత్వంలో, మంత్రి కేటీఆర్ మార్గదర్శనంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ లో పార్కుల అభివృద్ధి, కొత్త చెరువు, మినీ స్టేడియం, ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణం, తదితర అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సఫాయి అన్నా... సలాం అన్నా అనే పేరుతో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. అలాగే ఉత్తమ ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులను అతిథులు సత్కరించారు. అనంతరం మున్సిపాలిటీ కోసం కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్ లను అతిథులు ప్రారంభించి, స్టాల్స్ ను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ మంచె శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, కౌన్సిలర్ లు, మున్సిపల్ లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, పుర ప్రజలు పాల్గొన్నారు.



## హరగోపాల్ పై దేశద్రోహం కేసు ఎత్తివేయాలి

### కొరిమి వెంకటస్వామి



శంకరపట్నం, జూన్ 16 (మనం న్యూస్): హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ పై పెట్టిన దేశద్రోహం కేసును ఎత్తివేయాలని సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్టు కొరిమి వెంకటస్వామి డిమాండ్ చేశారు. శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సమైక్య రాష్ట్ర సమయంలో నక్సలైట్లతో ప్రభుత్వం నిర్వహించిన చర్చలకు హరగోపాల్ మధ్యవర్తిత్వం వహించారని గుర్తు చేశారు.తక్షణమే హరగోపాల్ పై దేశద్రోహం కేసును ఎత్తివేయాలని, ఈ చట్టాన్ని పూర్తిగా తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటనను ప్రజలు, ప్రజా సంఘాలు, మేధావులు ముక్తకంఠంతో ఖండించవలసిందిగా వెంకటస్వామి కోరారు.

## రేషన్ కార్డుల కోసం సిపిఎం నిరసన





సిరిసిల్ల టౌన్, జూన్ 16 (మనం న్యూస్): అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను వెంటనే అందించడంతో పాటు మార్పులు , చేర్పులకు అవకాశం కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, పట్టణ కార్యదర్శి శ్రీరామ్ సదానందం, జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి , సూరం పద్మ , అన్నల్దాస్ గణేష్ , నాయకులు ఎలిగేటి రాజశేఖర్ , గోవిందు లక్ష్మణ్ , బెజుగం సురేష్ , శ్రీపతి మునిందర్ , సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, జూన్ 16 (మనం న్యూస్) : రాష్ట్రంలోని అన్ని గ్రామాల అభివృద్ధి బి ఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, జాతీయ జెండాను ఎగరవేశారు. మున్సిపల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు జమ్మికుంట దుమ్ముకుంటగా ఉండేదని, తెలంగాణ వచ్చిన తర్వాత జమ్మికుంటలో సుందరమైన రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

జమ్మికుంట మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం 123 కోట్లు ఇచ్చి అభివృద్ధి చేసిందని కొన్నారు. గతంలో మంత్రిగా ప్రస్తుత శాసనసభ్యులుగా ఉన్న ఈటల రాజేందర్ హయాంలో ఎందుకు అభివృద్ధి జరగలేదని, కేవలం ఆయన వ్యక్తిగత ప్రయోజనాలకే సమయాన్ని కేటాయించారని ఆరోపించారు. రానున్న రోజుల్లో జమ్మికుంట నాయిని చెరువును సిద్దిపేటలోని కోమటి చెరువు తరహాలో సుందరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. పెట్టుబడి సహాయం కింద రైతులకు హుజురాబాద్ నియోజకవర్గంలో 523 కోట్ల 77 లక్షలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేకమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, రైతుల కోసం అహర్నిశలు కృషి చేసే మహోన్నతమైన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణను మరింత అభివృద్ధి చేసే దిశలా ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. అనంతరం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి కరపత్రాన్ని ఆవిష్కరించారు. జీవో నెంబర్ 59 కింద విలేకరులకు ఇచ్చిన భూములను రెగ్యులరైజేషన్ సర్టిఫికెట్లను ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందజేయడంతో పాటు మున్సిపాలిటీకి విశిష్ట సేవలు అందించిన మున్సిపల్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, ఆర్డీవో హరి సింగ్, తాసిల్దార్ రాజేశ్వరి, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## కళాశాలల్లో హరితోత్సవం, విద్యాదినోత్సవం నిర్వహించాలి

కొమురం భీమ్ ఆసిఫాబాద్, జూన్ 16 (మనం న్యూస్): జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేటు కళాశాలల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 19న హరితోత్సవం, 20న విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియేట్ కమీషనర్ ఆదేశాల మేరకు అన్ని కళాశాలల్లోని ప్రిన్సిపాళ్లు, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల ప్రోగ్రాం అధికారులు 19 న హరితోత్సవం నిర్వహించాలని తెలిపారు. హరితోత్సవంలో భాగంగా ప్రతీ కళాశాలల్లో మొక్కలు నాటి నీరందించే బృహత్ కార్యక్రమంలో అందరు విద్యార్థులు పాల్గొనాలని పేర్కొన్నారు. 20 న విద్యా దినోత్సవంలో భాగంగా వ్యాస రచన, వక్తృత్వం, పెయింటింగ్ తదితర పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, వార్షిక పరీక్షల్లో టాపర్లకు బహుమతులు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, ఉచిత విద్య గూర్చి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గూర్చి తెలియజేయాలని ఆయన తెలిపారు. అన్ని కళాశాలలు ఉత్సవాలను పండుగలా ఘనంగా నిర్వహించి ఉన్నతాధికారులకు తగు నివేదికలు పంపించాలని పేర్కొన్నారు.



# కొత్తపల్లిలో ఘనంగా పట్టణ ప్రగతి ఉత్సవాలు

కొత్తపల్లి, జూన్ 16 (మనం న్యూస్): రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లిలో పట్టణ ప్రగతి దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట మహిళలంతా కలిసి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ముగ్గులు వేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి డంపింగ్ యార్డ్ వద్ద నూతనంగా నిర్మించిన డి ఆర్ సి సి షెడ్ ను చైర్మన్ ప్రారంభించారు. పట్టణంలోని కాంతం స్కూల్ కు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు , మున్సిపల్ కౌన్సిలర్లు ,కోఆప్షన్ మెంబర్లు మున్సిపల్ అధికారులు కార్యాలయ సిబ్బంది కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి, స్థానిక అంగడి బజార్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి సఫాయి నీకు సలాం అన్న అనే కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య, సఫాయి సిబ్బందిని ఘనంగా సన్మానించి, అందరికీ రెండు జతల ఆప్రాన్స్, రెండు జతల గ్లౌజులు, సంవత్సరానికి సరిపడా సబ్బులు, కొబ్బరి నూనె అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలిచిన మహిళలకు చైర్మన్ రుద్ర రాజు , కౌన్సిలర్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. అనంతరం కౌన్సిలర్లు , కోఆప్షన్ మెంబర్లు మెప్మా సిబ్బంది అందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందించిన తెలంగాణ ఉత్తమ సేవా పురస్కార్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశయాలకు అనుగుణంగా దశాబ్ది ఉత్సవాలు రాష్ట్రమంతటా సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులు దేశమంతటా అన్ని రాష్ట్రాలలో చేయాలని కెసిఆర్ దేశ ప్రధాని కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్



వేణుమాధవ్, స్పెషల్ ఆఫీసర్ దేవేందర్, కౌన్సిలర్లు వాసాల రమేష్, చేరుపోతుల అంజలి, మానిపాటి వేణుగోపాల్ , గున్నాల విజయ, ఎస్ కె నాజియా, గండు రాంబాబు, చింతల సత్యనారాయణ రెడ్డి, వేముల కవిత, కో ఆప్షన్ సభ్యులు ఎండి ఫక్రుద్దీన్, శెట్టిపల్లి ప్రభాకర్, కట్ల మమత, బిఆర్ఎస్ నాయకులు బండ గోపాల్ రెడ్డి, జేరిపోతుల శ్రీకాంత్, స్వర్గం నరసయ్య, వేముల శేఖర్, గుణాల రమేష్, కట్ల సుధాకర్, ఎస్కే బాబా, ఎస్ కే మనోహర్ ఖాన్, గుంటి రాజమల్లు,ఏఇ డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా పరిషత్ స్కూల్ హెడ్మాస్టర్, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది, వెటర్నరీ అధికారులు, మెప్మా అధికారులు, ఆర్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాల లీడర్లు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## హుజురాబాద్‌లో ఘనంగా 'పట్టణ ప్రగతి'



హుజురాబాద్ రూరల్, జూన్ 16 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా పురపాలక చైర్ పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మొదట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గంధె రాధిక పురపాలక సంఘ కార్యాలయము నుండి పారిశుద్ధ్య వాహనాలతో కూడిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించి అక్కడే మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పట్టణ ప్రగతి నిధులకు ముందు ఉన్న పరిస్థితులను, పట్టణ ప్రగతి నిధుల మంజూరీతో చేపట్టి పూర్తి చేసిన పనుల అభివృద్ధిని గురించి రూపొందిచిన కరపత్రాలను విడుదల చేశారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో ఎంతగానో కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ ఆర్డీవో హరి సింగ్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్, కౌన్సిలర్లు, డిప్యూటీ ఇఇ ప్రభాకర్ , కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పట్టణాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

### ఎమ్మెల్సీ ఎల్. రమణ



జగిత్యాల, జూన్ 16 (మనం న్యూస్): పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరమని శాసన మండలి సభ్యులు ఎల్.రమణ అన్నారు. శుక్రవారం మునిసిపల్ టౌన్ హాల్ లో పట్టణ ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ, పట్టణంలో ప్రజలకు తాగునీరు, రోడ్లు, మురికి కాల్వలు, వంటి సౌకర్యాలతో పాటు ఇతర సదుపాయాలు కల్పించవల సిన బాధ్యత మునిసిపల్ అధికారులు, పాలనా యంత్రాంగం పై ఉందన్నారు. పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని, ప్రణాళికలతో పట్టణ అభివృధి చేపట్టాల న్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు నిరంతరం పనులు చేపట్టడం ద్వారానే పట్టణం సుందరంగా ఉంటుందని, పట్టణం సుందరీకరణ లో ప్రజల సహకారం అవసరమని అన్నారు. జగిత్యాల పట్టణంలో చేపడుతున్న అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారానే జిల్లా అభివృద్ధి కనబడుతుందని, భావి తరాల వారికి మంచి వాతావరణం, స్వచ్ఛ సర్వేక్షన్ కింద చేపట్టిన పనుల ప్రగతిని అందించాలని అన్నారు. పురపాలక సంఘం నిధులలో 10 శాతం నిధులు గ్రీనరీకి వినియోగించడం జరుగుతున్నదని తెలిపారు. టిఎస్ బి - పాస్ ద్వారా భవన నిర్మాణాలకు అనుమతులు అందించడం చారిత్రాత్మకమన్నారు. ఓపెన్ జిమ్ లు, వైకుంఠ దామాలు, నర్సరీలు, ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్యం, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నామని తెలిపారు. పారిశుధ్యం, హరితహారం కార్యక్రమాల నిర్వహణలో కోరుట్ల మున్సిపాలిటీకి అవార్డులు రావడం అభినందనీయమని అన్నారు. జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ అభివృధి సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రికి రెండు కళ్ళు అని, జగిత్యాల పట్టణంలో 50 కోట్ల నిధులతో ప్రధాన రహదారులు, జంక్షన్లు, మురికి కాల్వల నిర్మాణాలు, ఆధునీకరణ వంటి పనులు చేపట్టడం జరిగాయని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం 36.42 కోట్లతో 110 కిలోమీటర్ల నూతన పైప్ లైన్, పంపింగ్ స్టేషన్, రెండు రిజర్వాయర్లు, 5426 నల్లా కనెక్షన్లు చేపట్టామని తెలిపారు. 250 కోట్లతో 4500 డబుల్ బెడ్ ఇళ్లను నిర్మించడం జరిగిందని, పంపిణీ కార్యక్రమం కోసం లబ్దిదారుల ఆన్లైన్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. అనంతరం పారిశుధ్య కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులను సన్మానించి, కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఉత్తేజిత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు పాటల రూపంలో ప్రదర్శనలు ఇచ్చారు. అంతకు ముందు మునిసిపల్ అభివృద్ధికి సంబంధిన పనులపై రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మునిసిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఇంచార్జి మునిసిపల్ కమిషనర్ నరేష్, కౌన్సిలర్ల, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గంగపుత్రులకు ఎంపిపి క్షమాపణలు



మెట్ పల్లి, జూన్ 16 (మనం న్యూస్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఫిషరీస్ అధికారులు చేపట్టిన కట్ట మైసమ్మ ఉత్సవ సమయంలో గంగపుత్రుల సాంప్రదాయమైన వల, గొడుగులను వేరే కులస్తులతో వేయించడానికి కారణం ఎంపిపి మారు సాయి రెడ్డి అని పేర్కొంటూ గంగపుత్రులు నిర్వహించిన ఆందోళన ఎంపిపి క్షమాపణలతో సద్దుమణిగింది. శుక్రవారం ఎంపిపి ఇంటిని ముట్టడించడానికి ప్రయత్నించిన గంగపుత్రుల సంఘ సభ్యులను పోలీసులు నిలురించారు. ఈ నేపథ్యంలో ఎంపిపి సాయిరెడ్డి శుక్రవారం సాయంత్రం గంగపుత్రుల వద్దకు వచ్చి పలువురు రాజకీయ లబ్ధి కోసమే తనపై బురద చల్లే యత్నాలు సాగిస్తున్నారని, జరిగిన సంఘటనకు మీ మనోభావాలు దెబ్బ తిన్నట్లయితే దానికి తనను క్షమించాలని ఆయన కోరడంతో గంగపుత్రులు వెనుదిరిగారు.



## కెసిఆర్ ఆలోచనల మేరకు తెలంగాణ అభివృద్ధి

### ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

మెట్ పల్లి, జూన్ 16 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆలోచనల మేరకు రాష్ట్రాన్ని అన్ని రకాల అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో నరేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పట్టణ ప్రగతి వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ మరోసారి సిఎం అయితే దేశంలోనే తెలంగాణ మోడల్ రాష్ట్రం అవుతుందన్నారు. తెలంగాణ వచ్చాక పట్టణానికి అత్యధిక నిధులు వచ్చాయని, వార్డుల్లో రోడ్లు, మురికి కాలువలు నిర్మాణం జరిగాయన్నారు. పట్టణ శివారు ప్రాంతాలు వెంకట్రావుపేట్, ఆరపేట్, వేంపేట్ రోడ్డు గాని, వెల్లుల్ల రోడ్డు గానీ కరెంటుతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర్ రావు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు వజ్జేల బుచ్చిరెడ్డి, యమ రాజయ్య, కామిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, మొరపు గంగాధర్, లంక గంగాధర్, బంగారు కాళ్ళ కిషోర్, భీమనాతి భవాని సత్యనారాయణ, చర్లపల్లి లక్ష్మి, పూజ గిరి లక్ష్మి, ఎనగందుల వనజ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్, మున్సిపల్ అధికారులు, మెప్మా అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మంచినీళ్ల పండుగను విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

పండుగ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అగ్రహారం లోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్స్, ట్రీట్ మెంట్ ప్లాంట్ వద్ద కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని సూచించారు. నీటిని శుభ్రపరుస్తున్న తీరును ప్రతీ క్షేత్ర స్థాయిలో అందరికీ వివరించాలని అన్నారు. అలాగే అన్ని గ్రామాల్లోని సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ మంచినీళ్ళ పండుగ కార్యక్రమంపై మిషన్ భగీరథ అధికారులు రూపొందించిన కర పత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ఈ రవీందర్, గ్రిడ్ ఈఈ విజయ్ కుమార్, ఇంట్రా ఈఈ జానకి,తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలపై విజయ డెయిరీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను అనురాగ్ జయంతి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, డెయిరీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.

# ప్రశాంతంగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి, జూన్ 16(మనం ప్రతినిధి): జిల్లాలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉదయం ఫిజిక్స్, ఎకనామిక్స్ పేపర్-1 పరీక్షలో జనరల్, వొకేషనల్ కలిపి (1857) మంది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు (1589) మందికి గాను (1502)మంది హాజరుకాగా, (87)మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ (268) మందికి గాను (250) మంది హాజరు కాగా (18) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షకు 94.30శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్-2 పరీక్షలో జనరల్, వొకేషనల్ కలిపి (935) మంది పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు (819)మందికి గాను (787)మంది హాజరు కాగా, (32)మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ (116) మందికి గాను (109)మంది హాజరు కాగా (7)మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 95.80శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆప్రకటనలో తెలిపారు.

## నేడు విద్యుత్ అంతరాయం

పెద్దపల్లి, జూన్ 16(మనం ప్రతినిధి: )పెద్దపల్లి పట్టణంలోని 2సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 7గంటల నుండి 10 గంటల వరకు చందపల్లి, గాంధీనగర్, పెద్దమ్మనగర్, ఏరియా లలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్‌లైన్‌లకు తాకే చెట్టు కొమ్మలను తొలగించుట వలన విద్యుత్ లైన్లు మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సహాయకడివిజనల్ ఇంజనీర్ ఎం.సత్యనారాయణ ఆప్రకటనలో కోరారు.

# ఫుడ్ ఇన్స్పెక్టర్ పోస్ట్ నియమించాలి



కరీంనగర్, జూన్ 16 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఖాళీగా ఉన్న ఫుడ్ ఇన్స్పెక్టర్ పోస్టును భర్తీ చేయాలని కోరుతూ కమిషనర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ ఫర్ తెలంగాణ డైరెక్టర్ డాక్టర్ సి.శివలీలకు ఎబివైఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందించారు. అనంతరం అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ జిల్లాలో పుట్టగొడుగుల్లా హోటల్లు బిర్యాని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు విచ్చలవిడిగా ప్రారంభించి రెడ్ బకెట్, గ్రీన్, ఎల్లో బకెట్ అంటూ రకరకాల ముద్దు పేర్లతో భోజన ప్రియుల నుండి నిర్వాహకులు వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. కుళ్ళిన చికెన్, మటన్ బిర్యానీ సెంటర్లలో పలుమార్లు ప్రశ్నించగా సంబంధిత నిర్వాహకులు దాటవేత సమాధానం చెబుతున్నారని జిల్లా కేంద్రంలో జరిగిన పలు సంఘటనలపై ఫిర్యాదు చేయడానికై వెళితే సంబంధిత కార్యాలయంలో ఫోర్త్ క్లాస్ సిబ్బంది ఫుడ్ ఇన్స్పెక్టర్ ఖాళీ కుర్చీ మాత్రమే దర్శనమిస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో కేవలం జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగుల తోని మాత్రమే ఫుడ్ సేఫ్టీ అధికారి కార్యాలయం నడుపుతున్నారన్నారని ఇదే అదునుగా భావించిన నిర్వాహకులు ఇష్ట రీతిన హోటల్లో బిర్యాని సెంటర్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రకరకాల ముద్దు పేర్లతో భోజన ప్రియుల నుండి అందిన కాడికి డబ్బులు దండుకుంటున్నారన్నారు ఇకనైనా రెగ్యులర్ పోస్టును భర్తీ చేసి సంబంధిత నిర్వాహకులకు అడ్డుకట్ట వేయాలని అధికారులను డిమాండ్ చేశారు.



# రెనె హాస్పిటల్‌లో 18న ఉచిత మెగా వైద్య శిబిరం

కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 16 (మనం న్యూస్): రెనే హాస్పిటల్, హైదరాబాద్ మేవెన్ మెడికల్ సెంటర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వెరికోస్ వెన్స్, ఫైల్స్, ఫిస్టులా, ఫిషర్స్ కు సంబంధించిన మెగా వైద్య శిబిరాన్ని ఈ నెల 18వ తేదీన రెనే హాస్పిటల్ లో నిర్వహించనున్నట్లు రెనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ అంతర్జాతీయ వైద్యులు బాలాజీ పటేల్ కోల, ప్రముఖ సర్జన్ డాక్టర్ సంజయ్ సింగ్ యాదవ్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా వైద్య శిబిరంలో 2వేల రూపాయల విలువైన అనోస్కోపీ, 3వేల500 కలర్ డాప్లర్ స్క్రీనింగ్ పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలంతా నియోగించుకోవాలని కోరారు. పూర్తిస్థాయి అత్యున్నత స్థాయి ప్రమాణాలతో, ఆధునిక పద్ధతుల ద్వారా అతి తక్కువ ఖర్చుతో ఈ వ్యాధులను న్యాయం చేస్తామని ఆయన లిపారు.

# సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

### జాగో బంజారా మారో నంగార

### రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నునావత్ రాజు

జగిత్యాల ప్రతినిధి, జూన్ 16( మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 17న నిర్వహించనున్న గిరిజన పండుగ ఉత్సవాల్లో భాగంగా బంజారాల ఆరాధ్యదైవం అయిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి అయిన ఫిబ్రవరి 15వ తేదీని సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర జాగో బంజారా మారో నంగార రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నునావత్ రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. గిరిజనులు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారని వారి సంక్షేమానికై గిరిజన బంధు ప్రవేశపెట్టాలని, రాష్ట్రంలో గల అన్ని గిరిజన తండాలలో సంత్ శ్రీ సవాలాల్ మహారాజ్ దేవాలయాలు నిర్మించి ధూపదీప నైవేద్యం కింద గిరిజన పూజారులను నియమించాలని కోరారు.

# దేశ దిశ, దశ మార్చిన మోడీ ప్రభుత్వం

### బిజెపి మోర్చాలు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలి

### మోడీ ప్రభుత్వ సుపరిపాలన. అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ

కరీంనగర్, జూన్ 16 (మనం న్యూస్): కేంద్రంలోని మోడీ తొమ్మిదేళ్ల ప్రభుత్వ పాలనలో భారతదేశ దిశా దశ మార్చిందని, విశ్వంలోనే దేశాన్ని నెంబర్ వన్ స్థాయికి తీసుకొచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. భారతీయ జనతా పార్టీలోని ఓబీసీ, ఎస్సీ ఎస్టి , మహిళా, మైనారిటీ, కిసాన్, యువ మోర్చా, మైనారిటీ లు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని, ఆయా మోర్చా బాధ్యులందరూ, తమ తమ వర్గాలకు తొమ్మిదేళ్లలో కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం చేసిన మేలు, పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ను ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ మోర్చ సంయుక్త సమావేశం రేకుర్తిలోని జాడి బాల్ రెడ్డి సాయి మహాలక్ష్మి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో మోర్చాలకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. వివిధ వర్గాల అభివృద్ధి సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం పార్టీకి అనుబంధంగా బీసీల కోసం ఓబీసీ , దళితులు, గిరిజనుల కు ఎస్సీ ఎస్టి మోర్చా, రైతులకు కిసాన్ మోర్చా, మైనార్టీలకు మైనార్టీ మోర్చా ,మహిళలకు మహిళా మోర్చా, యువత కోసం భారతీయ జనతా యువమోర్చా ల విభాగాలు ఏర్పడ్డాయన్నారు . ఆయా వర్గాల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత



ఆయా మోర్చల పైనే ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 9 ఏళ్లలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిందని, వారందరి కోసంఅనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను , పథకాలను తీసుకువచ్చిందన్నారు. ముఖ్యంగా మోర్చా బాధ్యులందరూ ఇట్టి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పథకాలపై అవగాహన కలిగి ఉండి, విస్తృతంగా క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రతి గ్రామంలో ఆయా వర్గాలకు చెందిన ప్రజానీకానికి బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించే బాధ్యతను మోర్చాలే తీసుకోవాలన్నారు. మోర్చాలు మరింత బలోపేతం కావాలని, రాజకీయ సంఘటితశక్తిగా నిలవాలన్నారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా 9 ఏళ్లలో మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అందులో ముఖ్యంగా370 ఆర్టికల్, ఓబీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా , త్రిబుల్ తలాక్ అయోధ్య రామ మందిరం , వన్ నేషన్ వన్ రేషన్, నోట్ల రద్దు , స్వచ్ఛభారత్ , డిజిటల్ లావాదేవీలు , మేకిన్ ఇండియా , విదేశాంగ విధానం , ఆత్మ నిర్భర్ భారత్ , 220 కోట్ల ఉచిత కరోనా వ్యాక్సిన్ డోసులు , ఆయుష్మాన్ భారత్ , 80 కోట్ల మందికి మూడేళ్లుగా ఉచిత రేషన్ బియ్యం, నూతన విద్యా విధానం లాంటి నిర్ణయాల ను ప్రజల మధ్యలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు.9 ఏళ్ల బిజెపి మోడీ ప్రభుత్వ పాలనలో దేశం విశ్వ ఖ్యాతి ని పొందిందని, 70 ఏళ్లలో జరగనివి 9 ఏళ్లలో మోడీ ప్రభుత్వం చేసి చూపెట్టిందని, సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ బిజెపి ప్రభుత్వం ఆలోచన విధానంతో మోడీ ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వ పథకాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఒక్కొక్క పథకాన్ని సమగ్రంగా మోర్చాలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్ , కొరటాల శివరామకృష్ణ , కోమల ఆంజనేయులు , రాజేంద్రప్రసాద్ , కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, పుల్లెల పవన్ , ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , క్యాం వాసుదేవ రెడ్డి, మాజీ మేయర్ డి. శంకర్, బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, దళిత మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి, మోర్చా సంయుక్త సమ్మేళన కోఆర్డినేటర్ జాడి బాల్ రెడ్డి, మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, అధికార ప్రతినిధి బల్బీర్ సింగ్ , బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్శెట్టి సంపత్ జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్ ,దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్ , రాజు, ఒబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్నం ప్రకాష్ , మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ , కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ , కచ్చు రవి , బండ సుమ రమణారెడ్డిలతో పాటు బిజెపి రాష్ట్ర జిల్లా బాధ్యులు , వివిధ మోర్చ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

# మంథని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే మా ఆకాంక్ష

### వ్యాపారుల సంక్షేమం కోసం ప్రణాళికలు చేస్తున్నాం
### మంథని మార్పుపై ప్రజలు ఆలోచన చేయాలి
### పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్




మంథని,జూన్ 16 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మంథనిలో నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీచౌక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్,అడిషన్ కలెక్టర్ కుమార్ దీపక్,మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాన్ని పసిగట్టిన మంథని ప్రజలు 2014 లో తనకు అవకాశం కల్పించారని అన్నారు. అనేక ఏండ్లు మంథ నిని పరిపాలించిన కుటుంబపాలనలో మంథని ప్రజలు అనేక ఇబ్బందులుపడ్డారని అన్నారు.అప్పటి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన పుట్ట శైలజతో మంథనిని గొప్పగా తీర్చిదిద్దాలనే ఆలోచన చేశామని ఈ సందర్భంగా తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్‌నగర్ వాసుల గురించి ఆలోచన చేసి బర్రెకుంటను శుభ్రంచేశామన్నారు. 40 ఏండ్లలో ఏనాడు అంబేద్కర్‌నగర్ ప్రజలను కాంగ్రెస్ నాయకులు మనుషులుగా చూడలేదన్నారు. తాము బర్రెకుంట మురుగును బొక్కల వాగుకు మళ్లించామన్నారు.ప్రజల కనీస అవసరాలు తీర్చని చరిత్ర కాంగ్రెస్ పాలకులదని ఆయన విమర్శించారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజలకు సేవకులుగా బాధ్యతగా పనిచేసి ఉంటే ఈనాడు మంథని రూపురేఖలు మారి ఉండేవని ఆయన అన్నారు. 40 ఏండ్లలో జరుగని అభివృద్ధిని నాలుగేండ్లలో చేసి చూపిస్తే తనపై దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు సైతం ఆ ప్రచారాలనే నమ్ముతూ గత పాలకులను ప్రశ్నించకపోవడం మూలంగానే ప్రజలు మోసపోతూన్నారని అన్నారు. తుమ్మలు,పందులు తిరిగే బొక్కలవాగును ఏనాడు పట్టించుకోలేదని,రూ.36 కోట్ల నిధులు వస్తే నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. తాము నాలుగేండ్లలో మరో రూ.36కోట్లు తీసుకువచ్చి సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. అలాగే రూ.8 కోట్లతో చెక్‌డ్యాం నిర్మించి ఆహ్లాదకరంగా మార్చామన్నారు. రాబోయే రోజుల్లో బొక్కలవాగులో బోట్లు తిప్పుతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అరకొరగా నిధులు తీసుకువచ్చి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపి ప్రజల అవసరాలను గుర్తించలేదన్నారు. నాటి నుంచి నేటి వరకు మంథని ప్రజలను చీకట్లోనే ఉంచాలన్నదే కాంగ్రెస్ పార్టీ పాలకుల నూజమని ఆయన అన్నారు. మంథనిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే బిఆర్ఎస్ పార్టీ ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు. మంథని మున్సిపాలిటీకి నిధులు తీసుకువచ్చి సుందరీకరణపై దృష్టిసారించామని విదేశాల్లో ఉండే ప్రజలు మంథనికి వస్తే ఇక్కడే ఉండాలనిపించే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నదే మా లక్ష్యమని అన్నారు. ఆనాడు మంథని గ్రామపంచాయతీ సర్పంచ్‌లుగా ఉన్నవారు ఏ మాత్రం ప్రజల గురించి ఆలోచన చేయకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఈ క్రమంలో పుట్ట శైలజకు సర్పంచ్,మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించడంతో మంథనికి అభివృద్ధి బాటలు పడుతున్నాయని ఆయన వివరించారు. ఆనాడు గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులకు సక్రమంగా వేతనాలు చెల్లించలేదని,తాను పలుమార్లు అప్పటి సర్పంచ్‌లను కోరినా పట్టించుకోలేదని ఆయన వాపోయారు. ఈనాడు మున్సిపల్‌లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి కలెక్టర్‌కు ఎలా నెల వారీగా వేతనాలు వస్తాయో అదే రీతిలో కార్మికులకు వేతనాలు చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. వ్యాపార కేంద్రంగా ఉండే మంథనిని వ్యాపారుల సంక్షేమం కోసం అనేక ప్రణాళిక తయారు చేస్తున్నామన్నారు. మున్సిపల్ దుకాణ సముదాయంపై మరో అంతస్తు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. అలాగే పన్నుల బారం తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. రాబోయే రోజుల్లో మంథని రూపురేఖలు మార్చి అభివృద్ధి చేస్తామని,బర్రెకుంటను ఇతర చెరువుల్లా శుభ్రమైప నీళ్లతో నింపి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. నాడు,నేడు మంథ ని మార్పుపై ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్,మున్సిపల్ వైస్ చైర్మన్,సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,రైతుబంధు అధ్యక్షులు ఆకుల కిరణ్,కౌన్సిలర్లు రవి,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### సుల్తానాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజుకి సన్మానం



సుల్తానాబాద్,జూన్ 16 మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులుగా నూతనంగా నియమకమైన కూకట్ల నాగరాజుకి సుల్తానాబాద్ బిజెపి నాయకులు శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా సుల్తానాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నా వంతు బాధ్యతులను సక్రమముగా నిర్వహిస్తామని,నా నియామకానికి సహకరించి బిజెపి పట్టణ అధ్యక్షులుగా ఆశీర్వదించి అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యల ప్రదీప్‌కి,బిజెపి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్‌కి, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్‌యాదవ్‌కి అలాగే రాష్ట్ర,మండల,పట్టణ బిజెపి నాయకులకు,శ్రేయోభిలాషులకు,మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఓబిసి మండల అధ్యక్షులు చిట్టవేణి సదయ్య, బిజెపి నాయకులు ఏగోలపు సదయ్యగౌడ్,పెరుక రమేష్,ఉషణ అన్వేష్, మెండ శంకరయ్య, సలెంద్ర కొమురయ్య,అరుకూటి రవీందర్,వీరగోని కిరణ్‌గౌడ్,శానగొండ తిరుపతిచారి,జెట్టి రాజుయాదవ్,బిజెవైఎం జిల్లా నాయకులు బుర్ర సతీష్‌గౌడ్,పంతంగి శ్రీకాంత్,నూనె మహేష్, గజబింకర్‌యాదవ్,నవుండ్ల మహేష్,కేసిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి,కావేటి లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయకపోతే అడ్డుకుంటాం

### కాంగ్రెస్ నాయకులు

తిమ్మాపూర్, జూన్ 16 (మనం న్యూస్): అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు గ్రామాలలో ప్రజలకు, రైతులకు, లబ్ధిదారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాలలో అధికార ప్రజాప్రతినిధుల పర్యటనలను అడ్డుకుంటూ నిరసనలు, ధర్నాలను నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎలుక పెల్లి సంపత్ హెచ్చరించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ ప్రజాప్రతి నిధులు, ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలు మరిచిపోయారని, కేవలం ప్రజలను, రైతులను నమ్మిస్తూ, మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాలలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, రైతులకు ఒక లక్ష రూపాయల రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను ఇప్పటి వరకు ఏ ఒక్క గ్రామంలో కూడా అమలు చేయలేదని, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లపై ఉన్న సబ్సిడీలు ఎత్తివేసి, కేవలం రైతుబంధు పేరుతో రైతులను మోసం చేస్తుందని, కౌలు రైతులకు కూడా రైతుబంధు ను వర్తింపచేయాలని, గత 45 రోజులుగా వడ్ల కొనుగోలు బిల్లులు డబ్బులను రైతుల అకౌంట్లో వేయడం లేదని, దీనితో రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికార ప్రభుత్వా, ప్రజాప్రతి నిధులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని, గ్రామాలలో అధికార పార్టీ ప్రజాప్రతినిధుల పర్యటనలను అడ్డుకుంటామని, ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను అమలు చేసేంతవరకు నిరసనలు, ధర్నాలతో గ్రామ గ్రామాన పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అక్రమ కేసులు పెడుతూ బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. ఇచ్చిన హామీ లను మరిచి అక్రమ సంపాదన ధ్యేయంగా ఇసుక, గ్రానైట్, మట్టి తరలింపు ద్వారా ప్రజల సొమ్మును అక్రమంగా దోచుకుంటున్నారని, పేదలకు పంచె రేషన్ బియ్యం లో కూడా అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ ప్రభు త్వంతోనే ప్రజలకు, రైతులకు, సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ఎల్ గౌడ్, గవ్వ రాజేందర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బుర్ర అజయ్, మండల కో-ఆర్డినేటర్ మహ్మద్ సమద్, గ్రామ శాఖ అధ్యక్షులు గవ్వ రవీందర్ రెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, నగునూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి ఎల్లారెడ్డి, మహ్మద్ ఆశిక్ పాషా, అల్వాల కుమార్, చిన్నబోయిన రమేష్, గడ్డం రమేష్, వర్కోలు శ్రీనివాస్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీ,కుల వృత్తుల వారికి లక్ష సాయం అందేనా...?

### గంటల తరబడి పడిగాపులు

### కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం బారులు

### జిల్లాలో మీసేవ కేంద్రాల వద్ద గంటల తరబడి నిరీక్షణ

### తహసీల్దార్ కార్యాలయానికి కుప్పలు కుప్పలుగా దరఖాస్తులు

### పట్టించుకోని జిల్లా అధికారులు

### సర్వర్ డౌన్ అంటూ దాటవేస్తున్న రెవెన్యూ సిబ్బంది

పెద్దపల్లి, జూన్ 16(మనం ప్రతినిధి): సీఎం కేసీఆర్ మంచిర్యాల జిల్లా పర్యటనలో బీసీ కుల,వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష సహాయం ఎవరికి అందుతుందో తెలియదు..కానీ దరఖాస్తుదారుల నుంచి జేబులు మాత్రం ఖాళీ అవుతున్నాయి. సర్టిఫికెట్లు జిరాక్సులు, మరియు అప్లై కొరకు జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి లబ్ది పొందాలనే ఆలోచనతో ఉన్న వారి అవసరాన్ని ఆసరాగా తీసుకున్న కొందరు దళారులు సర్టిఫికెట్లు ఇప్పిస్తామంటూ..ఏకంగా పెద్ద మొత్తంలో వసూళ్లు పాల్పడుతున్నారు. చేతి, కులవృత్తులపై ఆధారపడి జీవనం కొన సాగిస్తున్న బీసీలలో 15కులాలకు తొలి విడతలో అవకాశం కల్పించిన సంఘతి విధితమే..ఆయా కులాలకు చెందిన వారు కుల ధృవీకరణ పత్రాల కోసం పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాలలో మీసేవ కేంద్రాలు, తహశీల్దార్ కార్యాలయాల చుట్టు లబ్దిదారులు బారులు తీరుతున్నారు.

**కిటకిటలాడుతున్న మీసేవ కేంద్రాలు..**

ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన రూ. లక్ష సాయం పథకం కుల, ఆర్థిక సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకుంటే మీసేవా కేంద్రాలలో మాత్రం ఇష్టమొచ్చినట్లు వసూలు చేస్తున్నారు. లక్షా సహాయం కోసం దరఖాస్తు చేసుకునేందుకు భారీగా బీసీలు ముందుకు వచ్చారు. అయితే మీసేవా కేంద్రాల నిర్వహకులు భారీగానే సొమ్ముచేసుకుంటున్నారని ఆవేదన చెందుతున్నారు. రూ.45లకు బదులు రూ.100 ఆపైనే వసూలు.. పట్టణంలో,పల్లె ప్రాంతాలనుంచి వస్తున్న నిరక్షరాస్యుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఒక్కో సర్టిఫికెట్ నమోదుకు రూ.45తీసుకోవాల్సి ఉండగా, రూ.100 నుండి ఆపైనే వసూళ్లకు పాల్పడుతున్నారు. పాత సర్టిఫికేట్లతో దరఖాస్తు చేసుకోవాలి...సర్టిఫికెట్ కోసం దరఖాస్తులు చేసుకోవాలంటే సుమారు రూ.300వరకు ఖర్చుచేయాల్సి వస్తుంది. అయితే పాత సర్టిఫికేట్లు లేని వారి



వద్ద ఇంక భారీగానే వసూలు చేస్తున్నారని దరఖాస్తు దారులు వాపోతున్నారు. మీసేవా నిర్వహకులు అడిగినంత ఇవ్వకపోతే సర్టిఫికేట్ సకాలంలో రాదనే భయంతో అడిగినంత డబ్బులు చెల్లించుకుంటున్నారు.

**ఈనెల 20వ తేది వరకు గడువు..**

ప్రభుత్వం రూ.లక్ష సాయం పథకం కోసం బీసీ సంక్షేమశాఖ ప్రకటించిన 15కులాలకు తొలివిడతలో అవకాశం కల్పించింది. దరఖాస్తు దారులు ఈనెల 20వరకు సమర్పించేందుకు గడువు ప్రకటించడంతో బీసీ కుల వృత్తులవారు ఆందోళన చెందుతున్నారు. మరింత గడువు ఇవ్వాలని కోరుతున్నారు.

**జాప్యం లేకుండా జారీ చేయాలి...**

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎక్కువ శాతం బీసీ కుల వృత్తుల వారు కలిగి ఉన్నారు. ఆదాయ ధృవీకరణ, కుల ధృవీకరణ ప్రత్రాల కోసం దరఖాస్తు చేశారు. ఆ సర్టిఫికేట్లు ఇంత వరకు జారీ కాలేదు. కార్యాలయంలో అధికారులను అడిగితే సర్వర్ డౌన్‌లో ఉందంటూ దాటవేస్తున్నారు. ఇప్పటి వరకు తహశీల్దార్ కార్యాలయం చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు. మేమేం చేయాలి సైట్ రావడంలేదు. అంటూ కోపంతో సమాదానం చేబుతున్నారు. ఏం చేయాలో దిక్కు తోచక బీసీ కుల వృత్తుల వారు ఆందోళన చెందుతున్నారు. అయితే సర్టిఫికెట్ జారీ కోసం తహశీల్దార్ కార్యాలయంలో డబ్బులు ఇస్తేనే సర్టిఫికెట్ ఇస్తున్నారనే ప్రచారం జోరుగాసాగుతోంది... ఇకనైనా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ద తీసుకొని సంబంధిత రెవెన్యూ అధికారులచే ప్రభుత్వ పథకాన్ని దరఖాస్తు చేసుకునే లబ్దిదారులకు, విద్యార్థులకు అవసరమయ్యే కులము, ఆదాయం, నివాసము సర్టిఫికెట్లు వెంటనే జారీ అయ్యేలా చూడాలని దరఖాస్తు దారులు కోరుతున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంథని ఎమ్మెల్యే



మంథని,జూన్ 16 మనం న్యూస్ : మంథని నియోజకవర్గంలోని, మండలాలలోని పలు గ్రామామాలకు చెందిన కెక్కర్ల రవి,మూల శ్రీనివాస్‌రెడ్డి,వేగొల్లపు శంకర్‌గౌడ్‌లు అనారోగ్యంతో ఉండగా వారిని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం డాక్టర్ అవధానుల శాంత నరహరి, జంగంపల్లి కనకయ్య,మాణిక్యం పాస్టర్,పెంట అశోక్‌లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటాలకు ఆయన పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సెగ్గం రాజేష్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పట్ల సమన్యాయం పాటించాలి

### పాత్రికేయులను చిన్నచూపు చూడడం ప్రభుత్వానికి తగదు

### కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు సాహెబ్‌హుస్సేన్



వీణవంక-జూన్16(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో వివిధ పత్రికల యందు పనిచేస్తున్న జర్నలిస్టుల పట్ల రాష్ట్రప్రభుత్వం సమన్యా యం పాటించాలని కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు మహ్మద్ సాహెబ్‌హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఆయన మండలకేంద్రంలో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం 23 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించి ఇండ్ల స్థలాల పంపిణీకి సిద్ధం చేసిందని, అలాగే మహబూ బ్‌నగర్ జిల్లాలో 155మంది జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేశారని అన్నారు. అలాగే గత ఏప్రిల్ నెలలో సిద్దిపేట జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గంలో మంత్రి హరీష్‌రావు ,కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులందరికి మంత్రి కమలాకర్ ఇండ్ల స్థలాలు పంపిణీ చేశారని ,రాష్ట్రంలోని మరి కొన్ని నియోజకవర్గాలు,మండలాల్లో కూడా ఇండ్ల స్థలాలను జర్నలిస్టులకు అందజేశారని అన్నారు. అర్హత గల జర్నలిస్టులు రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉన్నా కేవలం కొందరికి మాత్రమే ఇండ్ల స్థలాలు ఇచ్చి చేతులు దులుపుకోవడం ప్రభుత్వానికి తగదని అన్నారు. ప్రభుత్వానికి ,ప్రజలకు మధ్యవారదిగా ఉండి జర్నలిజంను వృత్తిగా నమ్ముకొని వార్తలు సేకరించి ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి ఎంతో సేవలం దిస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వానిదే నన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకొని జర్నలిస్టులందరి పట్ల ఒకే నియమాలు తీసుకొచ్చి ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని అన్నారు.

## లొంగిపోయిన మావోయిస్టు డిసియం జ్యోతికి ఆర్థిక సహాయం

కరీంనగర్ క్రైమ్, జూన్ 16 (మనం న్యూస్): మావోయిస్టు డిసియంగా పనిచేసి ఇటీవల లొంగిపోయిన రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం శివంగులపల్లికి చెందిన నేరెళ్ళ జ్యోతి అలియాస్ జ్యోతక్క (35)కు కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఐదు లక్షల రూపాయల విలువ చేసే చెక్కును అందజేశారు. మావోయిస్టు నేరెళ్ళ జ్యోతి గతనెల 12న సుబ్బరాయుడు ఎదుట లొంగిపోయిన విషయం విదితమే. ప్రభుత్వ అందజేసిన ఆర్థికసహాయాన్ని శాశ్వత అవసరాలకోసం



వినియోగించుకోవాలని పోలీస్ కమీషనర్ సూచించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలు

### ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, జూన్ 16 (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పెద్దపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. సఫాయి అన్న నీకుసలాం అన్న...సఫాయి అమ్మ నీకు సలాం అమ్మ అంటూ నినాదాలతో స్థానిక జూనియర్ కళాశాల మైదానం నుండి అమర్‌నగర్, మజీద్, జెండాకూడలీ, కమాన్ కూడలీ మీదుగా కూనారం రోడ్డుగల నందన గార్డెన్ వరకు సాగింది. మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మెప్మా మహిళలు నెత్తిన బోనాలు, బతుకమ్మలు, కోలాటాలు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. పట్టణంలోని పలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్,



వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



